గ్ర సానుభూతి కోరవచ్చును. వెంక శ్వర్లుకు అటువంటి సానుభూతి అవ ం లేనట్టు కనిపించింది. తానూ తన ర్యా సంబంధించిన చోట తన తల్లి ద్రులూ, తోబుట్టువులూ, స్నేహి లూ — అందరూ పరాయివాళ్ళే నన్న ందేవాడు వాడు. 'నేను నా భార్యతో ఉండటం చూసి మీరెవరూ ఓర్చ కుండా ఉన్నారని నాకు తెలుసులే!' న్నట్టుండేది వాడి వాలకం. ఈ క్షణం ర్యతో పకపకలాడుతూనే ఉండేవాడు. రుక్షణం ఆ గదిదాటి ఇవతలపడి ంతలో గంభీరంగా ఐపోయేవాడు. డి వెధవ గాంభీర్యం చూడగానే అంద ఆరికాలిమంట నెత్తికెక్కేది.

"అమ్మా, దానికి ఆకలి అవుతున్న ది అన్నంపెట్టూ!"

"నాన్నా, నాకొక రూపాయి ఇయ్యి!" ఈ విధంగా అనేవాడు వెంకటేశ్వర్లు.

"దానికి ఆకలి అవుతూవుంటె నతో ది చెప్పదుట్రా?" అనేది తల్లి.

"నేను బజారికి పోతున్నాను, ఏం 'వాలో చెప్పరా!" అనేవాడు తండ్రి. 'టికి సమాధానం ఉండేదికాదు.

దద్దమ్మ కనక వెంకటేశ్వర్లు భార్య ది మోజువల్ల అయినవాళ్ళకు కాకుండా య్యే ప్రయత్నం చేశాడు. కాని గా యువతి భర్తకోసం తనవాళ్ళను వదు కోలేదు. ఆమె వారానికొకసారి ట్టింటికి ఎడెనిమిది పేజీల ఉత్తరం రాసేది. తన సుఖపురోజులన్నీ పుట్టిం టోనే వెళ్ళిపోయినట్టూ, వాటిని తలుచు కోవటం తప్ప తన జీవితానికి ఇక ఏమీ మిగిలిలేనట్టూ, భర్తతో చెప్పుకునేది. అందుకని వెంకటేశ్వర్లు పెళ్లాన్నిచూసి చాలా జాలిపడేవాడు. భార్యకు తన ఇల్లు మళ్లీ పుట్టిల్లంత సుఖంగా చెయ్యాలనీ, ఆమెకు గతం జ్ఞాపకం రాకుండా చెయ్యా లనీ చాలా ప్రయత్నం చేశాడు. తన ప్రయత్నం ఒక్కరవ్వయినా ఫలించక పోవటం చూసి వాడికి నిస్పృహ కలగ లేదు — వెనకటి ప్రయత్నమే రెట్టిం పైంది.

తన ప్రవర్తనా, తన భార్య ప్రవర్తనా ఎవ్వరూ మెచ్చుకోవటం లేదని వెంక టేశ్వర్లుకు నమ్మకంగా తెలిసినప్పుడు వాడు భార్యతో ఆ విషయం చెప్పి, 'వీళ్లు ఓర్చలేనివాళ్ళని నాకు తెలుసును. అందుకనే నేను మొదటినుంచీ వాళ్లను లక్ష్యం చెయ్యటం లేదు!' అన్నాడు. వాళ్లు ఆమోదించనిది తన నిర్లక్ష్యమేనని వాడి మట్టిబుర్రలోకి ఎక్కలేదు.

"ఏమైనా చెప్పండి. నాకు మీరైనట్టు మీవాళ్ళంతా ఎందుకవుతారు" అన్నది హైమవతి.

"అవును మరి!" అన్నాడు వెంక టేశ్వర్లు మనస్ఫూర్తిగా. తన భార్య తన్నుకూడా తన అప్తవర్గంలో చేర్చి నందుకు తనకు కలిగిన ఆనందాన్ని వాడు భార్యకు ఏమాత్రమూ తెలియనివ్వ

